ప్రతీక్ష

ప్రతీక్ష

[ఖండకావ్య సంపుటి]

రెండుచింతల లక్ష్మీ నరసింహ శాస్త్రి

శ్రీ

కళా కల్లోలినీ గ్రంథమాల, 3

గుంటూరు

సర్వస్వామ్యములు కవివి

ప్రథమ ముద్రణము : విక్రమ

౧౯౪౦

చంద్రికా ముద్రాశాల - గుంటూరు

శ్యామలకు

ఏకృపామతినామ మెద దలంచినమాత్ర
నఖిలవాంఛితములు నపుడ తీరు
ఏమహామహిమాన్వితా మంగళాకార
మాత్మ గాంచినమాత్ర నఘము లడగు
ఏవిశ్వశక్తి సంసేవించినంతన
శతమఖపుణ్యంబు సంభవించు
ఏపుణ్యచారిత్రయితిహాసములు విన్న
శ్రవణేంద్రియంబులు సార్థకించు

ఆచతుర్దశలోకవిఖ్యాతకీర్తి
శాంతిపూరితగుణగణ్య శ్యామలాంబ
కధికతరభక్తి నర్పింతు నంకితముగ
మన్మనోభావభరిత మిమ్మహితకృతిని.

ఆ మె తో

ఆగు మోాలలన ! ఏ మాా గమనత్వర ?
మేఘూలపర్వ్వ లీ లాఘువంపు
జూాపు లేలా ? రూాపశో భాధృతాాంగికి
కట, యేమి యీాత్మృణీకాారబుద్ధి !
నివ్వేరపాటూాకొా, జవ్వనపు బిగియొ,
సంఘు మొప్ప ది దనాాచాార మనియొ
తప్పుగా నెంచుకో దగదు సుమీా నన్ను
బాాధించినట్లు నీబాాధపడుట

నిల్చి మాాటాాడరాాదొా నిర్నిద్రఫణితి,
పోల్చుకొాని చూాడనీరాాదొా ముఖకమలము,
ముందువెనుకలు చూాడ కోసుందరాాంగి !
గర్వపడె దేల ? మముబోాంట్ల గన విదేల !

చూాచియు చూాడనట్లు వికచోాత్పలనేత్ర, నటించె దేల ? ఆ
రాాచరికంపుబెట్టు లవురాా తగునా ? నవనీతకోామలం
బౌాచెలికాారపుం గవికుమాారుసముక్షమునన్; త్వదీయ దృ
గ్వీచికి మాారుగా ప్రణయగీతిని బాాడనె యాాలకింతువే !

ముగుద వీ విపుడు రాబోవుజీవితమున
ప్రౌఢ వౌదువా మార్దవమ్ము వీడి
లౌక్యమ్ము పాలి కల్మషము నూనగబోకు
బండబారునో లేతగుండె నీది

కోమలీ! కష్టదశామగ్న వైనప్డు
కర మిష్టు లౌదురు కవులు నీకు
మది నొదవెడు మృదుమధురంపుభావాల
నీ రెంత యని తూలగింపబోకు

మీయసామాన్యమాధురి కేయవాంత
రమ్ము వాటిలకుండ కళంక మేమి
దరికి రాకుండ జేయు, విద్యావతీ! త్వ
దీయహృదయస్థ మైన దేతీపితలపా!

ఏల కోల్పోదు వబల! నీస్వేచ్ఛ నీవె?
కప్పిపుత్తువు లోనిదుఃఖంపుపొరలు,
పల్కెదిసుమంత సుఖము గంపంతగాగ,
అకట, నిను నీవె మోసగించుకొనె దేల!

కడలి కెరటాల తెరగున కాలగతులు
విసరినవి నన్ను పాషాణవితతిపైన
ఒక వినూత్నలావణ్యదివ్యోదయమున
జాలి తలపించు ప్రేమవీక్షణముకొరకు

ఎంత గాలించితినో మండు టెండ యనక,
చీకటి యనక, పరులు హాసింతు రనక,
రెండుకన్నులు వేయిగా, రేయి పవలు
నొకటిగా మది పేర్చెడు నుత్తలమున.

అదియ యేకాంత మైన

అదియ యేకాంత మైన అన్యోన్యమధుర
భాషణమ్ముల ప్రసరించి ప్రణయరాగ,
మస్మదావేశకళ లంటి, ఐక్యపరచి
మనమనమ్ముల పాడుకొమ్మనదె మనల
నవ్యగీతాలు;
శాశ్వతానందకాంక్ష
నెవరు కనరానిచోటుల కెగిరిపోమె!

కనుగొనలనుండి వదలిన, మినుకుమినుకు
మనిన, ఎడద కలంచిన ఆత్వదీయ
దృక్కుల స్రవించె ప్రేమసందేశలహరి!

తేల్చి తేల్చియు, పైరెప్ప వాల్చి, ఆచి
ఆచి, దృగ్గోలికల నూపివైచినావు!

వేడినిట్టూర్పుగాలికి వెచ్చగిల్లి
నీలధమ్మిల్లశిఖలలో వ్రేలబడిన
మల్లెవిరిచెండులే నాట్యమాడ దొడగె?

చూపువాలున తరలి నావైపు జాగు
కోమలారుణపాణి గైకొన దలంచి
చకితహృదయుడ నే చేయి చాచులోన
ముడుచుకొనినావు;

నా వ్రాలుమెడను త్రిప్పి,

జీరవోయినయెలుగు కుంచించి 'హా' య
టన్న దూరాన నా కేక కద్రిరాజు
నిద్ర లేచి తలెత్తి కన్విచ్చి చూచె !

*

నీ నా బ్రతుకులు

ఎండి మండెడు గొంతునే యెత్తి మరల
పాడలే నింక నాపాడువడిన గాథ;
ఈశ్వరత్కాలచంద్రిక కించుకంత
నాల్క తడివారె, తియ్యదనమ్ము లూరె
పాడబో నింక నాపాడువడినగాథ !

పరుసదన ముట్టిపడునో యీ కరకుచేత
తాకితినయేని తొలిసారి తావకీన
మృదుకపోలమ్ము, చెలియ ! వర్షించునేమొ
అరుణసలిలోష్ణధారల నయ్యొ బ్రతుకు
వెరపు గదిరిన యూసరవెల్లి యాయె !

ఎడపెడల కాలగతికుచే బడియు తుదకు
గాలిబ్రతుకీతనిది, నీది కరుణకొరకు
ప్రేమకొర కేడ్చుబి త్తరిలేడిబ్రతుకు,
పర్వ్వులిడుదుము మన మీప్రపంచగోళ
బహిరనన్యస్థలాలకు బ్రమసి యెగసి !

*

జీ వి త ప థ ము

'కోమల రసాల కిసలయ గుచ్ఛములను
గలుగు మధురిమ మప్పికాంగన యెరుంగు
కవికుమారుని భావరేఖల స్ఫురించు
ప్రణయమాధురి తత్ప్రియాంగన యెరుంగు'
అని ప్రబోధించె నన్ను నాయంతరాత్మ
జీవితపథంబు నపుడు వీక్షించినాను
అది ప్రియాహీనజనుల కనంతకష్ట
దాయకము, దుర్గమము ... ...

*

పి లు పు

'ప్రేయసీ!' యని దీర్ఘపుబిలుపు పిలిచి
మారు వినరామి నాగొంతు జీరవోయె!
నిండుదన మిది నీపాల నిలిచెగాని
కెలకుల మహీరుహశ్రేణు లులికిపడవొ!
రాల్చదో మల్లికావల్లి రగిలి పెటులు
నస్మదంగముపై ప్రసవాశ్రుకలిక!

ఆ రో హ ణ ము

ఏశిలా వేదిపై సుఖాసీన వగుచు
నిమ్మహామౌనగంభీర మీ ప్రశాంత
సులలితైకాంత సౌఖ్యమ్ము చూరగొనుచు
రవ్వగాలికి వదలె దీరమ్యగీతి
హే వనేందిర ! యిప్పర్వతేంద్రు గూడి

సాహసించి అవారితోత్సాహి నగుచు
విజనపథ మొందు తవిలి యివ్విపినవసన
ధారి నిమ్మహోత్తుంగ భూధరము నెక్కి
క్రమ్మరగ లేక యున్నాను ప్రవరువోలె !
హా వరూధిని ! ఏనికుంజాంతరమున
పొంచియున్నావో యిం కలయించబోకె
నీవిలోకనకాంతి యీనీవిలాస
విభ్రమావేశపరునిపై విరియనిమ్ము !
దారి తప్పిన నీవాని దరియ రమ్ము !

ఇదె పెనురాతిబండ గమ
కించుచునున్నది అంత యెత్తునుం
డి దిగ పడల్పగాబడి పె
టిల్లుమని నాతల వ్రయ్యచేయగన్ ;

అదె పొదరింటిలో నొదిగి
　　వ్యాఘ్రి భయంకరశాతదంష్ట్రిలన్
పొదివి యెటూయెటూ యనుచు
　　పొంచియ యున్నది నన్ను చీల్పగన్

ఈగతి మృత్యుదేవత చ
　　రించెడు సానువనాంతసీమలన్
రా గత మేమి నే నిచటి
　　రమ్యపురాతనశిల్పచిత్రముల్
ప్రేగొనరించు దృష్టి కను
　　వెర్రితలంపున వచ్చి యేకత
మ్మీగుహ జొచ్చి, బాలకుడ,
　　నేడ్చుచునుంటి మహాభయమ్ము చేన్

ఈనిరంతరతీక్ష్ణాతపాన గ్రాగి
ఈతనూవల్లి చెరడువారేనొ యేమొ!
ఎపుడొ వర్షాస్రవంతిచే నీడ్వబడెదు
నంతదా కీశిలాతతి నంటి యిటులె

మ్రగ్గుదునొ మాడుదునొ యేరు రానిచోట
ఈవిటపిగుల్మములమధ్య, ఈభయంక
రారవార్భటిన్ ;

ఈమేను రవిలి రవిలి
మండిపోవునో ఆర్పరాకుండుసెగల,
ఫణివిషార్చుల, దావపావకశిఖలను !

అస్పృష్ట గాథ

పూలవానల తడిసిన మొక్కవోవు
నాలతాతన్వి నాటిసాయంతనమున
ఉరుములకు మెరుపులకు నెట్లొంటి నోర్చి
రాగలిగెనో కో ప్రియునివార్తానుసరణి!

వచ్చి వెలవెలపోవు నవ్యాకిలి గని
ఇది యశుభ మంచు శంకించి యెద చలింప
చేజెరగు పూని చెక్కిళ్ల చెమట దుడిచి
వనిత జంకుచు నాగృహాంగణము జొచ్చె

శయ్య నిర్జీవియై యున్న శత్రు జూచి
మూర్ఛవోయె లతాంగి చూపోపలేక
మూర్ఛదేరి కనుల్ విప్ప మొదట యెదుట
కాన నయ్యె నిజేశుండు ఖడ్గపాణి

వారిదృక్పథము లవారణ గలిసె
వారి దరస్మిత ఫణితులు గలిసె
బహునిరీక్షితవాంఛ ఫలియించినట్లు
లిరువు రొండొరుల జేరిరి శంక వీడి!

*

నిత్యపథికుడు

ఇత డతం డౌన యీ పలవించు నితడు,
ఈకృశీభూతమూర్తి, జీర్ణకృత్తైక
వస్త్రసంరక్షితాంగు, డధ్వానుగతికు
డిత డతం డౌన ?

నాపైన ఇంచుకంత
నేపు నిలిపినవాడు కంజూపు, ఎపుడో
పరిచితియు గల్గువాడు లా, గరచి పిలుతు
నా, పిలిచి యడుగుదునా ? —

"హే పథికవర ! ఆర్య, ఒక్కింత యాగు
డీతరుచ్ఛాయ గాల్నిల్చు డిసుక వేడి
కెంతకం దెనో యరికాళ్ళు లెండ యనక
ఈనదీతీర మంటి పో నెంతు రెటకు ?—

మన్మనఃపటాంచలముల మసక మసక
గా నెవో స్మృతిరేఖ లూగాడు నిపుడు —

ఆంధ్రరాజ్యరమాపతి నాంధ్రవిష్ణు
నాదిరాజన్యచంద్రు తదాలయమున

చూడ శ్రీకాకుళము పోవుచుంటిరో కోఁ,
కృష్ణవేణీ సరిత్సాగరోష్ణబాష్ప
మిళితసంశ్లేషరవములు మేళవింప
దివ్యవైమానికులు భూమి దిగుస్థలమ్ము
తీర్థరాజమ్ము హంసలదీవి చేర
నేగుచుంటిరో కో !

తల యెత్తరేల ?
ఏల పొగులుదు ? రిటు మండు నెరుపుకనుల
నేల తెరవరు ? తిలకింపరేల యీమ
హాప్రవాహచిత్రోరు భంగ్యంతరముల ?

నీలిమబ్బులయంచుల దేలియాడు
ఆవిహంగాల నిశ్చింత హాయి బ్రతుకు
ఏల గమనింపరో విచ్చుటెడదతోడ ?
మరచిపోరేల తీరనికొరత లన్ని ?

చూపు పసివాడునట్లు కుంచుకొని ఏదో
ఏదో తలపోసి తలపోసి ఈదరాని
శోకసాగరమున మున్గజూతు రేల ?
ఈభవజ్జీవికను విదారింతు రేల ? "

••• ••• •••

" ఒక్కసారి ఒకేసారి ఒరగినా న
ఖాతదుఃఖాంబురాశిలో, కాలు జారి
నాను రోగార్తిఘురమున, నాడు నేడు
నాగినో లేను వెన్నెత్తిగోగ లేను !

"నను బలుకరింతు రెవ్వ రనామకుడను,
ఒత్తిగిలి పోవుచున్న యీ ఒంటిగాని ?
వెరగుపాటున తడబడు వీనియడుగు
లేల యిటునటు తరలింతు ? రేల కదిపి
ఊపి రెచ్చగొట్టుదురు ?
ఓహో, నాపురాత
నాభిధేయమ్ము నే హృదయమున నిలిపి
పిలుచుచున్నారు మీ రేటికేలవారు !
నేటితో పాతికేడులు నిండబోలు
నీయసంబద్ధజీవికి ఎన్నిసార్లు
జారిపడినాడో మురిపించు చలువరాల
పైన, పరిణయినీ సౌధసోపానపాళి
పైన ... ...

"ఎవతె నన్నుద్ధరించు నాహృదయపీఠి
నెవతె సమలంకరించు నం చెంచినానొ

ఆమెయే ఆమెయే నేడు నామసలెడు
శాంతిపథమున కంటకసామ్య మూనె !

"ఇవి భుజంగములే కబళింపగోరి
చేరినవి నన్ను అంగనాకారములను
దాటిపోవలె నివి పన్నుకూటములను
జిక్కువడకముం దన్ని త్యజించియైన !

"ఈవిశాలావనీతలి నెచటికేని
బోయి బ్రతుకుదునా మారుమూల నెటనో !
ఇక బ్రతుకగలనా ? సుకియింపగలన ?
ఎడద రగిలెడు కార్చిచ్చు నడపగలన ?

"నిలువ గలిగితినా ? నిగనిగల నీను
పాపపడగపై పాదమ్ము మోపినాను,
సెగల నెగజిమ్ము చితిపైన చిందులాడి
నాను, రాల్చుకో గోరి ప్రాణాలబరువు !

"పోదుగా మొండిజీవము మొరడు మేన
నుండి ఆర్చుకో నార్చుకో నుడిగి ఉడిగి
సత్తువలు వాసి జీర్ణించి సగము చచ్చి
వికృతరూపినై మృత్యుదేవికి సయితము
వెరగు పుట్టించి వెగటు దోపించి పరమ

నీచనీచదాస్యములకు నిలిచి నిలిచి
నీడనై త్రొక్కిళుల బడి నీరజాప్త
కిరణతీవ్రాతపాగ్నికి కరిగి సురిగి
అంతరించెడుదాక మృత్యాశ లేదొ !

"విస్మరింప లేకుంటి నావెనుకటికథ
తీసుకో లేక యుంటి బంధితకరములు !

"ఎవరికి చెప్పుదుర్గాహ్యాదయ మిచ్చినప్రాణసఖుండు నెమ్మొగం
బవతలివైపు త్రిప్పె ముదమార మదీయకథల్ సదా వినం
దవిలెడు నీసఖుండు స్వమనోగతరీతులు విప్పిచెప్ప డిం
కెవరికి వ్రాతు లోనిభరియింపగరాని వ్యథాంతరర్థముల్?

"తలపునకు బారి దేహము దద్దరిల్లి
ఉబుకు ఎదలోనినెత్తురు లుడికి ఉడికి
విరిగి నీరయిపోయె నామరుగడియనె;
మరగ కాగిగ ముర్నె నే మరచియున్న
ఉన్నతాశయవాంఛ సముద్ధరించి
నన్ను దరికొన్న లఘుతరాపన్నిచయము
సరకు గొన కీవిశాలేల సాగి చనిన
ఇంత కృశియింపకుండెడి దేమొ కాని
దేవ! నాపడ్డపాటు లతీంద్రియములు !

" దేశదేశాలు తిరిగి ప్రాణాశ లుడుగు
వేళ కీయల్పవయసున వికృతమూ ర్తి
జేరుకొంటి మాయాంధ్రదేశీయనగరి;
ఇటనె కాలుదు చితిపైన, ఇటనె నుసిగ
మారి యీనేల గలియుదు మరల నిటనె
దేహి యగు నస్మదాత్మ స్వదేశి యగును !

" ఎద లతుకబోనియింట నికేమి సుఖము
నా కని తలంచి దాస్యబంధములు త్రెంచి
తిరుగుచున్నాను హృదయశాంతిని గనంగ
పోయివత్తును సెల విందు మీయమూల్య
దర్శన మ్మోష్ఠా మరల బద్ధానురాగి ! "

*

ప్ర వా సి

అపు డెపుడో ఆసగొల్పి న న్నాదరించి
విసపుబలుకుల మిగుల నొప్పించె నామె
పెడమొగము పెట్టి పైబడుప్రేమరాశి
నాడు పోద్రోసికొంటి మందమతి నగుచు !

ఎద రగులు నిమ్మహాదాహ మెట్లు తీరు ?
క్రాగి క్రాగి నశించు నిక్కఠినతనువు
చంద్రకాంతపురాయి, నిజమ్ము, కరగు
సోకుటే లేదుగా నవజ్యోత్స్న దీని !

జాలి గదిరిన నావిలోచనయుగమ్ము
నేడుగా చూచుప్రేమచిహ్నతత్తృణాలు;
ముదిమి కైవ్రాలు నాతొలిప్రొద్దునుండి
సొగయు నిట్టూర్పుగాడ్పుల నెగసిపోమె ?

ముకుళితాశాసుమమ్ము పామోద మగుచు
విచ్చునో విచ్చదో యేది వెరవు నాకు ?
జీవితాధ్వమ్ము మాసి నశించకుండ
దాటగలుగుదునే యీయెడారిబయలు ?

నలు దెసల మూఁగి న న్నెనఁగొనియు గరవ
కిక్కుటిలపన్నగముల విజృంభణమ్ము
మోహపాశబంధితు డై నమూర్ఖ జనుని
కట్లు నా కాసఁగొల్పు నస్వంచలముల !

*

ఇది కఠినురాలు

ఇది కఠినురాలు; దీనిహృదింద్రియంబు
రాతితో జేసియును బాదరసము పూత
మెరుగు లీనింపదలచి నాతరళదృష్టి
గరళసిక్త మొనర్చె, నెక్కడివిధాత !

ఈపె తొల్లి వాసంతికాహృద్యవల్లి;
నేడు నవసిన తనదేహనీలిమమ్ము
నాకనుంగవ జిమ్మి లోకైకనాథు
పదనఖాగ్రములన్ బడవైచు నన్ను !

తనయురస్సీమ నను హత్తికొనినదినము
పెల్లుబికి మన్మనోనురాగోల్లసనములు
ముందరయ కేగి చెలికనుబొమ ధనువుల
నెక్కువెట్టంగబడుచు నాదిక్కె తరలు !

ఎటు లెరిగి యొరిగి యిది సహించువాడ ?
నాకు సద్యఃపరిమోదసంధాయిని ఈ ర
హఃప్రణయవిదుషీమణి, అయ్యో యొటులు
దీనియెడను వైముఖ్యము నూనువాడ ?

స్వేచ్ఛావసానము

స్వేచ్ఛ యటంచు నే దభిలషించితినో అదె పంప, గ్రుడ్డి, న
స్వచ్ఛపథాలవెంట బడి సాగినయంతకు నేగి వక్రపున్
తుచ్ఛులమాయలంబడి యధోగతి కీడ్వగనై మనోవినూ
త్న చ్ఛవి గోలుపోయినవృథామతి బంధితుడైతి నేటికిన్

నాయాశల్ విఫలమ్ములై మురియుటల్
        నన్మించి నల్వంకలం
బోయెన్; చెప్పగ లేను నే డెదియు సం
        బోధించి శాంతింపనో
నో యీ వైశాల్యములో; రసార్ద్రిమధురం
        బూహాప్రపంచంబు; బా
ధాయాసం బెగబోసికొం చెటకు నీ
        దంగల్గుదున్ వార్ధిలోన్

సడలినజీవితాశయవిచారి; నలౌకిక సత్త్వవృత్తిచే
చెడినమహాంధుడన్; చలితశీలుడ; గిట్టనివారిలోపలన్
అడుగిడి తీసికోదలచినంత తదాగ్రహకీలి సోకి బె
గ్గడిలి తలంకి నిష్ఠురవికంపితశాంతుడ నైతి దీనతన్

సహనమె శీలలక్షణము సంస్కారణేష్టులముఖ్యలక్ష్య మం
చు హృదయవీణ నే యపరిశుద్ధుని కష్టపుకర్కశాంగుళీ
నిహతికి నోర్వ జేసి యవనీభర మూనిన శేషున ట్లధః
కుహరమునందు త్రోయబడి కుళ్ళి కృశించి నశింపనుంటిగా!

నను నే నొవ్వగనాడుకో నితరులున్ నాపేర్మి తా మోర్వలే
కనృతప్రాయము లౌవిమర్శనలు సేయన్ రెంట పేర్చెడ్డవా
డను కాగా సరసుం డెవండో గురుజాడన్ నన్నమీపించి తా
నును నాతో పడివచ్చు నిర్జననితాంతోగ్రాటవీసీమకున్

నాకంటం బడి నాకరగ్రసితుడై నా కింపు గూర్పంగ నా
రాకాచంద్రునికైన సాధ్యమె దరిద్రజ్యోతి నాకండ్లలో
శోకారిష్టవికారముల్ గొలుపగా శుష్కక్రియాశీలినై
రేకుల్ రాలినపద్మము ట్లెటుల నిర్జీవిన్ భవం బీడ్చెదన్ ?

జితాంతుడు

పూజా ద్రవ్యము; దీని బ్రేయసికి తాంబూలంబులో నుంచి నే
డీజాలంగద యంచు జింతిలెద; దేవీపాదమధ్యస్థభూ
మీజీర్ణాశ్రుకణంబులార ! అనరో యీమాట నేడైన నిం
కేజాగున్ సహియింపలేడు సెల వీవే యంచు నాదేవితోన్

ఈజడివానలో నెచటి కేగెదొ, యింతి ! భవత్పదాంబుజో
త్తేజితపాదుకాద్వయము తెమ్మిటు; ఈభవదీయదాసు డా
శాజితదైన్యుడై యిపుడు సప్తమహోదధిఘోషితస్వకీ
యాజినవల్కలంబులనె అర్పణసేయు నుపాయనంబుగా

విలువ యెరుంగలేక నను బిల్చినయెల్లరివెంట బోయి ఆ
వల నెదురొడ్డువారి పటువంచనలందున చిక్కి కొట్టుకొం
చలసి కృశించి నిద్రబడి యావల మేల్కని అద్దమందు లో
దెలియ పరీక్షగా నరసి త్రిమ్మరుదున్ పురవీథులన్, కటా!

పోరాదో అసువుల్ తమంత నిపుడీపూర్వాహ్ణవేళన్ దశా
శారాగోన్మిళితంబులై పవన నిశ్వాసావధూతంబులై;
రారాదో అపరాహ్ణవేళ త్రిజగల్లావణ్య రేఖాచల
త్సౌరభోన్మిళితానిలమ్ములు మదాంతర్యమ్మునే చేరగన్

ఈయాపెశపరంపరల్ తెగి నిరాశే దిక్కుగా వాలి యి
ష్టేయూస్తున్ శిలపై; కలల్ తెరలుగా మృత్యుప్రియభ్రాతృడే
దో యాడించును నిద్రనాటకము; రేపోమాపో రానున్న అ
ల్పాయుర్ద్యోతకరీతి; నట్లయియు రాదాయెంగదా, చిత్రమా!

ఇది యున్మాదమె నాకు; దీనికళలే యే నన్యథాబుద్ధినో
అదనుం వేచి తిరస్కృతాఖిలజగద్ వ్యాసక్తునిం జేయు; నా
యెదలో నేదో కలంచి నిర్మలిన నిద్రాపద్ధతిం మాన్పి సం
పద లూరించును భావిజీవితగతిం పన్నీటిలో తేల్చుచుం

ఇంకెన్నాళులో యీసమీపగత
బాధవ్యాసువుల్ పోకయుం,
టిం కెన్నాళులో నాకు నిచ్చటి
నిశాహేమంతదీర్ఘార్థముల్-
శంకాపంకిల మైననామనసులో
స్వాతంత్ర్య రోచిర్విసూ
త్నాంకూరంబులు రేకు లెత్తగ
మహోన్మాదిం చెడంగోరెదం

ఈ అజ్ఞాతము దాటి బైటపడి యేదే నొక్కదివ్యాక్షురీ
తోయం బానితినా చలించిన మనోధోరితులే ఊర్ధ్వతే
జోయానంబుల నొంద నాకొరకు విద్యుద్దాబల యెచ్చోటతా
నాయాసంపడుచుండునో అటకె పోనా నేల కాల్దన్నుచుం

✽

స్వేచ్ఛావిహంగము

రామచిలుకను గాను రాయంచ గాను
కోరి పేర్కొనుట కే గోయిలను గాను
ఊరు పేరును లేని యొకపుల్గు నేను
ఒంటిమై చనుచుందు నోరు లెరుగకుండ

నా చెల్మి నెదగోరి నను జేరుచుంద్రు
దూరదూరాలకే తొలగు చేగెదను
వెనుదిరిగి చూడకే వెర్రిపాటలు పాడు
చదలాభ్రవీథిలో నలరు చేగెదను

ఆదరింపరటంచు నాగ్రహింతు నొకప్డు
ఆదరించిన నాడు అటు చూడనే చూడ
అజ్ఞానమో లే కహంకారమో నాకు
నన్నెటు దలంతురో నన్ను దూషింతురో !

మొ ర

నాలుగేడులతప మదీనాటికేని
ఈడుగా వాంఛితార్థరసోదయంబు
ఈవిరహాబాధ, చెలి! సహియించు చిటుల
ఎంతనియొనష్ట దుర్భరైకాంతతపము?

ఈవిషాభీలకీలి నుపేక్ష సేసి
వదలితిరయేని నను మాడ్చి పంపు నిదియ
ఓదివిజులార! దితితనూజాతులార!
దీనిపని జూసి పిదప మథింపరయ్య

కూపనిర్ఘాతవాతసంకుచితకుక్షి
గూలబడి లేవలేకున్న గొడ్డువోలె
అకటకట! యీనిరంతరైకాంతమంద
జీవిత మిదెట్లు గడచి కాంక్షింతు బ్రజను?

కోర్కి యేప్రొద్దు లేవ పైకొనెడు నదియు
నీట వ్రాసినవ్రాతయై నిలువదె గద
ఈమనశ్చపలత్వవిరామరహిత
గతుల దుర్భర మగును నాబ్రతుకు రోజు!

గగనబిలమున మెరుగుదీగల గనుగొని
మురిసి యులరుచు సమ్మోదశరధి మునిగి
తేలలే కేద్తు నేడ్చి ని స్తీరవార్థి
కీవలపు గూర్చి విన్పింతు నెద మొరయగ !

*

క న్ని య లు వీ రు

కన్నియలు వీరు తమభావికాలదశల
గురు తెరుగలేక సరసపుగోష్ఠి నుండ్రదు
మబ్బుతెర గప్పి వీరియమాయికంపు
బ్రతుకునే మాటుపరచునో వెతల ముంచి

పిలువవచ్చినయువిద నివ్వెరపడి త
నంత తా మరలి చనె, దిగ్దంతిగమన;
ఈముగుదపేరటాలు తన్నే వరించి
పైన వాలునో పక్షి అభ్యాంతరమున

మబ్బుటెరులలో బడి దారి మరుగువడు వి
హంగతతులు మరలుడు కులాయములకు
ఏల నావలె నీరును హితవధూవి
యోగతిమిరాంధతాదుఃఖయోగు లగుట?

తుహినకర! నీవియోగనిర్వాహణభార
మతినిశితమై కలువకన్నె నడలగొట్టె;
ఇపుడు నీసన్నిధియు నాపె నెగిచిపట్టి
అణచు లజ్జానిగూఢవాంఛాంతరముల

వీణ వాయించు నీయలివేణి తన మ
నోవికారము లణచి వినూత్నగీత
మాధురుల నార్ద్రమైనమానసములోన
రేపు కనరానికోర్కులు తీపు లూర !

ఇమ్మహాజనార్ణవ మీనిశేశునుదయ
కిరణరోచిర్ధవళితమ్ము, క్షీరజలధి;
కాదయే నుష్ణకరుమయూఖాళి గరగి
నేల బారెడు కైలాసనిర్మలగిరి !

*

మ ద న !

కలతనిదురకు నీస్వప్న గగనలతకు
కౌగిలి యమర్చి అంతలో కనులు తెరతు
వేయొడందలు లోనిదే వేగిరింతు
కలతు వెదపైనిర క్తసిక్త వ్రణాళి !

ద్రోహి వనుచు నెరింగియు దొంగిలింతు
వెదల నీ వని యొరిగియు నేల బేల
వోలె దరిసితినో భవత్పాలితామ
లామరవనాంతసీమ ప్రేయసిని వెదుక ?

కల్పవృక్షముతో పాలకడలినుండి
పొంగి తలయెత్తె నీదుఃఖభూరుహంబు;
ఈవిషద్రుమశాఖల కెగసి ప్రబతికి
కోయిలలు కూయు నేడు శ్రీకూజితములు

ఎట గనెడువాడనో తొల్లి యిందుముఖుల
సుందరాననమందహాసోదయములు

ఆటనె మణిసర్పభోగనాట్యములరుచులు
మూర్ఛితు నొనర్చి నాజీవముల గలంచు

పచ్చగోడల మేడలోపల వసించు
ఇందిరారమణి నిజము ఖేందు కాంతి
పరపుటనో యేమొ మదన! శార్వరిని మించి
వెలుగులే చిమ్మ మన్మనోవీథి నేడు

ఎద యమృతసిద్ధి గన్న వారిదము లైన
దినములే గొడ్డుపోయి దుర్దినము లయ్యె
కష్టములు కాలములును శుష్కములు క్రియలు
ముగ్ధహృదయాన నింపు కష్టరపుచేదు

*

నాటి దృశ్యము

ఈగ్గిలంబడునడుగుల నెంచి యెంచి
కదలుపాలిండ్లు పైటలో పదిలపరచి
వెనుక దిగడిన ప్రియునికై కనులు మరల
ఒంటి జనలేక చనలేక యువిద చనెడు

ఈలతాంగిశిరోజము లెనయుట గద
నవవికచమల్లికలకు నౌన్నత్య మబ్బె
ఈపరిమళ మిది కాంతదే యటంచు
నమ్మకయ నమ్మి నాహృదయమ్ము లాగు

సెజ్జపై శయనించు నీచిగురుబోణి
మేనినవకమ్ము లాని నావైనకనులు
చీకటుల గను లనలముం జినుకుమణులు
శాంతశీతలములు సుప్రసన్నము లగు!

*

ప్రళయము

ఈయఖండవృష్టి యింతింత యనరాక
కురిసి కురిసి రాలె యరుగనున్నొ
భూనభోంతరములు పొంగి పొరలి పారి
జగము సర్వ మౌనొ జలమయమ్ము !

ఘళఘళార్భటు లివి చెట్లు విరిగిపడెడు
నట్టిరవములు వీని కల్పాయుజీవు
లెల్ల ధృతిసెడి యెద దూలి యిలను గూలి
పెద్దపెట్టార్చుచున్నవి భీతమతుల !

ఇది యుగాంతప్రళయ మేమొ ! ఇపుడు ప్రకృతి
మైమరచి నిద్రవోయెడి మత్తువేళ
కాలకుటిలుడు శివమెత్తి కడలు పిండి
పోయుచున్నాడు తరుగనిపోత...

*

నిస్సహాయత

పడుదునా ఉంకించి పారు నీ యేటిలో
దిగుదునా పాతాళతీర్థ గర్భమ్ములో
పాయదో దేహ మీ ప్రాణానిలార్భకుల
ఖడ్గాహతుల నెత్రు కాల్వ లగునందాక

ఈ యుషస్సంగీత మేవియచ్చరకాంత
విరహగళ గళిత రవ తరళ నిర్ఝరిణియో
ఈ ప్రొద్దు మేల్కొలుపు నీరేడుభువనాల
దీని విని గనలేక దిగులువడు ప్రాణితతి

అపరగిరి కరుగు నీ యరుణకిరణద్యుతుల
దుస్సహమ్మగు చెదో నిస్సహాయత దోచు
మిన్నొరసి పరచు నీ మిసిమిపులుగుల రొదల
గత్యంతరాన్వేషణాత్యవసర మ్మెదో !

ప్ర కృ తి తో

విరిగి పడినయాకాశంపు తరుగో యేమొ
కరిగి ప్రవహించు నీప్రాతరరుణకాంతి
ఇదియొ ఆకాశగంగ వారిదతనూజ
తనకొరకు పై కెగయు నబ్ధిధైర్య మణచు

భూమి యిది ఆకసం బది భువనచయము
నెల్ల పరికించి రాగల డితడనిలుడు
అగ్ని యిది ఉదక మ్మది అద్భుతంబు
ఈమహాపంచభూతవర్గీకరణము

నిను వెదకికొంచు వచ్చి యీనిష్ఫలుండు
ఇట నిదే దీనమానవు డేడ్చుచుండె
రాగదే దేవి, ఓ భూతరాజ్యరమణి !
నీవచస్సుధ గ్రోలి శాంతింపనీవె

మనుజసంఘమ్ము నడుమ జీవనము కష్ట
మైననాడు నిన్ జేరంగనరుగుదెంతు
తండ్రి కోపింప తల్లిని దరియురీతి
ఓజనని ! నా కొనర్తు మహోపశాంతి

నీవినుటకై గళ మ్మెత్తి నిర్మలాంత
రంగరాగప్రవాహమ్ము రవళి గలిపి
నారహస్యమ్ము లన్ని సంచలనపరతు
నీరహస్యమ్ము నా కెరింగింప వపుర !

ఎటు లెరుగనౌనో యీసాంద్రహిమసమాధి
ముద్దనయి జడమునయి విపద్దశ నయి
చలనమే లేని వస్తుసంచయమునందు
ఒకటిగా మారిపోదునో ఉండియుండి !

*

కవి (ఇతర) కృతులు

శకుంతల విజయము

[చంపువు]　　　　రు ౦- ౦

హృదయవిహంగము

[గీతికా సంపుటి]　　　　రు ౦-౪-౦

– అముద్రితములు –

నాటికలు

కథలు

వ్యాసములు